


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం
08 ఆగస్టు 2025 పేజీలు : 08


కావలిలో అమృత్ పథకం

## ప్రాజెక్టుల స్థితిగతులేంటి ?



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లోని కావలి, గుడివాడ పట్టణంలో నీటి సరఫరాను అందించే ప్రాజెక్టుల స్థితిగతులు తెలియజేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో 43 కోట్ల అంచనా వ్యయంతో, కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో రూ.25.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టుల ఆలస్యానికి కారణాలు తెలియజేయాలన్నారు. ఒకవేళ ప్రాజెక్టు ఖర్చు, సమయం మించిపోతే దాని వివరాలు తెలియజేయాలని ఆరా తీశారు. ఈ మేరకు లోక్‌సభలో అమృత్ ప్రాజెక్టులపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు గురువారం సమాధానం ఇచ్చారు. అటల్ మిషన్‌ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్) కింద 2017 ఫిబ్రవరి 27న

02



- హైడ్రాలిక్ యంత్రాలను రంగంలోకి దించిన నగరపాలక సంస్థ
- క్రమబద్ధీకరించుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరిక

2వ రోజూ కొనసాగుతున్న

## అక్రమ కట్టడాల కూల్చివేత



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరులో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాల తొలగింపు ప్రక్రియ రెండో రోజు గురువారం కూడా కొనసాగింది. నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులను నిర్మించిన వెంకటరామాపురం, జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియలో రెండోరోజు హైడ్రాలిక్ యంత్రాలను కమీషనర్ నందన్ రంగంలోకి దించారు. మూడు భవనాలను కమిషనర్ ఆదేశాల మేరకు

మిగతా 2

సీఎం చంద్రబాబు సహకారంతో..

## దేవాలయాల అభివృద్ధి

- ఆత్మకూరులో అలఘునాథస్వామివారి
- కుంభాభిషేకంలో ఎంపీ వేమిరెడ్డి దంపతులు
- స్వామి ఆశీసులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు.

02



## చేనేత వస్త్రాలు ధరించాలి



- జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్
- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం
- ఒక పండుగలా జరుపుకుంటున్న చేనేత కార్మికులు
- చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ

8లో..

బ్రిటీష్ పరిపాలనను తలపిస్తున్న

## కూటమి ప్రభుత్వం



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితా రెడ్డి

లోపల పేజీలో

బంగారు కుటుంబాల ఎంపిక

## వేగవంతం చేయాలి

02 పేజీలో



### సీఎం చంద్రబాబు సహకారంతో..

# దేవాలయాల అభివృద్ధి

**అలఘునాథస్వామివారి కుంభాభిషేకంలో ఎంపీ వేమిరెడ్డి దంపతులు - స్వామివారి ఆశీసులతో ప్రజలు సంతోషంగా ఉండాలి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘునాథస్వామి వారి మహా కుంభాభిషేకంలో వారు పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయ శిఖరానికి అభిషేకం చేసి.. అలఘునాథస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ మండపంలో జరిగిన శ్రీదేవి భూదేవి సమేత అలఘునాథ స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 800 ఏళ్ల చరిత్ర ఉన్న శ్రీ అలఘునాథ స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వామివారి పునఃప్రతిష్ట చేసి 12 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆలయాల పవిత్రత, హిందూ ధర్మ రక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తూ.. పాలన సాగిస్తున్నారని వివరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు




15 నుంచి స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నారని, ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే.. రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్న సీఎం చంద్రబాబుకు స్వామివారి ఆశీసులు అందాలని ఆయన ఆకాంక్షించారు.

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఎంతో ఘన చరిత్ర ఉన్న అలఘునాథస్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఆలయం అభివృద్ధి చెందిందని వివరించారు. అలఘునాథ స్వామివారి ఆశీసులతో జిల్లాతోపాటు ఆత్మకూరు ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి దంపతులు, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.


## బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం చేయాలి : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి, బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర పీ4పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్లోని శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ దిశగా పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను, మార్గదర్శిలను ఆగస్టు 15లోగా ఎంపిక చేయాలని సిఎస్ సూచించారు. సుమారు 15 లక్షల బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో బంగారు కుటుంబాలు, మార్గదర్శిలను ఎంపికను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 18,870 బంగారు కుటుంబాలను, సుమారు 5 వేల మంది మార్గదర్శిలను ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమే లక్ష్యంగా అందరిని సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్, సిపివో నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, పరిశ్రమలశాఖ జిఎం మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశీర్వాదంతోనే ఎంపీటీసీగా ఎన్నికయ్యాను

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు బిట్ -1 ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చలంచర్ల కామేశ్వరి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని నెల్లూరులోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. టీడీపీ ఎంపిటీసీ అభ్యర్థినిగా ఎంపిక చేసి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి చల్లంచర్ల కామేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సహకారంతో విడవలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక టిడిపి నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పర్యవేక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి కలిసిన వారిలో ఈస్టర్ ఛానల్ డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఏటూరు హరి రెడ్డి, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యం రెడ్డి, కోవూరు మాజీ ఏఎంసీ చైర్మన్ పూండ్ల అచ్యుత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కావలిలో అమృత్ పథకం ప్రాజెక్టుల స్థితిగతులేంటి ?

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి రూ.56.11 కోట్ల విలువైన రెండు నీటి సరఫరా ప్రాజెక్టులను అపెక్స్ కమిటీ ఆమోదించిందన్నారు. అలాగే గుడివాడ పరిధిలో మరో 2 ప్రాజెక్టులను మంజూరు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నివేదించిన ప్రకారం, కావలి నగరంలో రూ.13.13 కోట్ల విలువైన ఒక ప్రాజెక్ట్ పూర్తవగా.. రూ.42.98 కోట్ల అంచనాతో ఉన్న మరొక ప్రాజెక్ట్ అమలు దశలో ఉందన్నారు. కొవిడ్-19 ప్రభావం, ముడి పదార్థాలు/కార్మికుల కొరత వల్ల పనుల్లో జాప్యం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపినట్లు వివరించారు. ప్రస్తుతం సవరించిన అంచనా వ్యయం రూ.56.11 కోట్లతో సెప్టెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇక గుడివాడ పట్టణంలో రూ.41.4 కోట్లతో చేపట్టిన రెండు నీటి ప్రాజెక్టులు పూర్తయినట్లు చెప్పారు.

### 2వ రోజూ కొనసాగుతున్న

## అక్రమ కట్టడాల కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగిస్తున్నారు. అనుమతులను అతిక్రమించి చేపట్టిన అనధికార నిర్మాణాల తొలగింపుకు గతంలోనే నోటీసులు జారీ చేసి, డెమోలిషన్ ఆర్డర్స్‌ను కూడా యజమానులకు అందజేశామని కమిషనర్ నందన్ తెలిపారు. భవనాల యజమానులు కొంత గడువు కోరి స్వయంగా అక్రమ నిర్మాణాలని తొలగించుకుంటామని ప్రకటించి, నిర్దేశించిన సమయానికి తొలగించకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అదనపు అంతస్తుల నిర్మాణాలు తొలగించే ప్రక్రియను చేపట్టామని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం మార్గదర్శకాలలో భవన నిర్మాణ యజమానుల సౌలభ్యం దృష్ట్యా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, వాటిని సద్వినియోగం చేసుకొని ఇకపై నిర్మాణాలను చేపట్టాలని కమిషనర్ సూచించారు. నగరంలోని అనధికార కట్టడాలు, ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించివేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### బ్రిటీష్ పరిపాలనను తలపిస్తున్న కూటమి ప్రభుత్వం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రత్యర్థులపై దాడులు చేయడం, ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టడం, జైళ్లకు పంపడం చూస్తుంటే రాష్ట్రంలో బ్రిటీష్ పాలన కొనసాగుతుందా.. అనే అనుమానం కలుగుతోందని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో టీడీపీ నేతలు వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నాయకుడు వేల్పుల రాము, నేతలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓ ప్రతిపక్ష పార్టీకి చెందిన శాసనమండలి సభ్యుడికి రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఉంటుందా ? పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తమ అధికారంతో ప్రజలను భయాందోళనలకు గురి చేసి గెలవాలని చూస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికల స్వేచ్ఛ ఆటంకం కలిగించే వారిపై ఎన్నికల కమీషన్ తక్షణమే చర్యలు తీసుకొని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు. దాడి చేసిన వారిని గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి.. పులివెందుల జెడ్పీటిసి ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కోరారు.

# నెల్లూరును 'డ్రగ్ ఫ్రీ' జిల్లాగా మార్చడమే ధ్యేయం

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాలకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, సరదాగా మొదలయ్యే ఈ అలవాటు.. చివరికి వారు ఈ వ్యసనానికి బానిస అవుతున్నారని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలియ జేశారు. ఆయన ఆదేశాలతో అదనపు ఎస్పీ సౌజన్య సూచనల మేరకు నెల్లూరు జిల్లాను 'డ్రగ్ ఫ్రీ' జిల్లాగా మార్చడమే ధ్యేయంగా జిల్లా పోలీసు లను ఆదేశించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 988 ఈగల్ క్లబ్ ఏర్పాటు చేయడంతో పాటు రైల్వే, ఎక్సైజ్, డ్రగ్స్ విభాగాల సమన్వయంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 24 డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు.. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడితే అటువంటి వారిని రిహెబిలిటేషన్ సెంటర్లకు తరలించి అదేవిధంగా జిల్లాలో ఉన్న 2డి అడిక్షన్ సెంటర్ల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా నెల్లూరు పోలీసులు విస్తృతంగా స్కూల్స్, కళాశా లలో, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విద్యా ర్థులకు విస్తృతంగా వారు అవగాహన కల్పిస్తున్నారు. మాదకద్రవ్యాలు అక్రమ రవాణాతో పాటు వాడకం కూడా నేరమని, వాటిని వినియోగించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని వారు తెలియజేశారు. అంతేకాకుండా ఈగల్ క్లబ్స్ కార్యకలాపాలు, ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్




1971 గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే కాలేజీ ప్రాంగణంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కాలేజీ యాజమాన్యానికి వారు సూచించారు. విద్యార్థులలో మాదక ద్రవ్యా లపై అవగాహన పెంచడం, బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు ప్రోత్స హించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు తెలిపారు. అనంతరం 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని విద్యార్థుల అందరి చేత చెప్పించి, ప్లకార్డులతో ప్రదర్శన చేయించారు. ఈ సందర్భంగా ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, డ్రగ్స్ అమ్మిన, వినియోగించే వారి గురించి డైల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నెల్లూరు పోలీస్ వారు తెలియజేశారు.

## నేర నియంత్రణపై ప్రజలకు అవగాహన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు మరియు బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మోగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన షేక్ మహ్మద్ జావీద్ అనే విద్యార్థి జోనల్‌స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ చాటాడు. గతనెల్లో కళాశాలలో సమాచారహక్కు చట్టం-2005పై నిర్వహించిన క్విజ్ పోటీల్లో మహ్మద్ జావీద్ ప్రతిభ కనపర్చి జిల్లాస్థాయికి ఎం.పికయ్యారు. జిల్లాస్థాయిలో సైతం తన ప్రతిభ కనపర్చి జోనల్ స్థాయి ఎంపికయ్యారు. జోనల్ స్థాయిలో బృంద సభ్యులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనపర్చి ఈనెల 11న జరిగే రాష్ట్రస్థాయిలో పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విక్రమ్, వెం కటేష్లు మహ్మదావీద్ను అభినందించి బహుమతి పంపిణీ చేశారు.

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ స్థాయిలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జూన్ 15 నుండి ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాలో గురువారం వింజమూరు గ్రామం నందు ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్య క్రమాన్ని కొంకల రామచంద్రారెడ్డి పొలంలో ఉద్యాన శాఖ, త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉద్యాన అధికారి ఎంవీ సుబ్బా రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో పాటు ఇతర ఉద్యాన పంటల సాగు గురించి కూడా వివరించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరగ డమే కాకుండా, దేశీయంగా వంట నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి ఇది దోహదపడుతుందని చెప్పారు. సాంప్రదాయ పంటల సాగులో రైతులు చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలు, మార్కెటింగ్ ఒడిదుడుకులను ఎదు ర్కొంటూ, ఎన్నో కష్టాలు పడినా ఆదాయం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటుంది. ఈనేపథ్యంలో చాలా మంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారి స్తున్నారు. ఈ మార్గంలో ఆయిల్ పామ్ సాగు వారికి ఆశాకిరణంగా మారుతోంది. మనదేశం ఆహార ధాన్యా ల విషయంలో స్వయం సమృద్ధిని సాధించినప్పటికీ, వంట నూనెల విషయంలో మాత్రం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోంది. అంతర్జా తీయ పరిణామాల వల్ల వంట నూనెల ధరలు తరచూ హెచ్చుతగ్గులకు లోనవుతుం డటంతో, భారత ప్రభుత్వం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అనే పథకాన్ని ప్రారంభించి వంట నూనె పంటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో ఆయిల్ పామ్ పంటకు ముఖ్యస్థానం కల్పించింది. ఈ కార్యక్రమం కింద, ఈ ఆర్థిక సంవత్సరానికి మన జిల్లాలో 1400 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి 1100 హెక్టార్లు అలాగే అమ్మా పామ్ ప్లాంటేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి 300 హెక్టార్లు లక్ష్యంగా కేటాయించారు. ఈ మెగా ప్లాంటేషన్‌లో భాగంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 128.00 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది.

### ఆయిల్ పామ్ సాగు వివరాలు

ఆయిల్ పామ్‌ను ఎకరాకు 57 మొక్కల చొప్పున ట్రైయాంగిల్ పద్ధతిలో లేదా 50 మొక్కలను 9x9 మీటర్ల చతురస్రాకార పద్ధతిలో నాటవచ్చని తెలిపారు. భూసారం, యాజమాన్య పద్ధతులు, మొక్కల ఎదుగుదల ఆధారంగా, నాల్గవ సంవత్సరంలో నుంచే దిగుబడి మొదలవుతుందని చెప్పారు. మొదటి కాపులో ఎకరాకు 3 నుండి 4 టన్నులు, ఏడేళ్ళ వయస్సు ఉన్న తోటలకు 8 నుండి 10 టన్నుల దిగుబడి ఆశించవచ్చని వివరించారు. పామాయిల్ సాగుకు సంవత్సరానికి ఒక ఎకరాకు 35వేల నుండి 40 వేలు ఖర్చవుతుంది. జూలై నెలలో పామ్ ఆయిల్ ఎఫ్ఎఫ్బి ధర టన్నుకు 17979 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. సరాసరి దిగుబడి 8 టన్నులు అనుకుంటే 143800 /- ఆదాయం వస్తుంది ఖర్చులన్నీ పోగా ఎకరానికి 108800 /- నికర ఆదాయం పొందవచ్చు.

### అంతర పంటలతో అదనపు ఆదాయం

ఆయిల్ పామ్ సాగులో ప్రారంభ మూడు సంవత్సరాల్లో పత్తి, వేరుసెనగ, కూరగాయలు, పూల మొక్కలు, అపరాలు వంటి అంతర పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల అనంతరం ట్రైయాంగిల్ పద్ధతితో పోలిస్తే, చతురస్రాకార పద్ధతిలో కోకో అంతర పంటగా సాగుచేస్తే రెండు పంటల నుంచి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు.

### ప్రభుత్వ రాయితీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంపోర్టెడ్ ఆయిల్ పామ్ సాగు కోసం ఒక్కొక్కటి 193/- విలువ గల ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా రైతుకు ఇస్తున్నారు. అలానే ఎరువులు పురుగు మందులు, యాజమాన్య పద్ధతుల కోసం ఒక హెక్టారుకు ఒక సంవత్సరానికి 5250 చొప్పున మొక్క నాటిన సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల వరకు 21000 ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది. అలాగే అంతర పంటల సాగు కూడా సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. అంతేకాక, యాంత్రీకరణ, నీటి వసతికి సంబంధించి పరికరాలపై రూ.20వేల నుండి రూ.1,50,000 వరకు రాయితీ అందించబడుతుందని చెప్పారు.

### ఏపీఎంఐపీ సబ్సిడీ వివరాలు

డ్రిప్ సిస్టమ్ పరికరాలపై 5ఎకరాల లోపు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ, 5-10 ఎకరాల మధ్య ఉన్నవారికి 70శాతం, 10ఎకరాల పైబడి ఉన్న వారికి 50శాతం సబ్సిడీ అందించనున్నట్లు ఏడిహెచ్ అనురాధ తెలిపారు. రైతులకు ప్రాధాన్యత కలిగిస్తూ డ్రిప్ పరికరాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

### త్రీ ఎఫ్ కంపెనీ వినియోగదారుల సేవలు

3ఎఫ్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రైవేట్ లిమి టెడ్ ఏజీఎం సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 9 కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేసి రైతుల నుంచి పామాయిల్ గెలవలను కొనుగోలు చేస్తున్నామని తెలి పారు. త్వరలో కొత్తగా ఎరువుల గోడౌన్‌తోపాటు, నందిపాడు కలెక్షన్ పాయింట్‌తోపాటు ఎరువుల గోడౌన్ కూడా ఏర్పాటుచేసి 45రోజులపాటు వడ్డీ రహిత అప్పుగా ఎరువులు అందించనున్నట్లు చెప్పారు.

### కొత్తపేట ఫ్యాక్టరీ పునఃప్రారంభం

త్వరలో కలిగిరి మండలం కొత్తపేట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే నర్సరీ పరిశీలన సందర్భంగా రైతులకు నాణ్యమైన మొక్కలు వేగంగా అందించే విధంగా త్రీ ఎఫ్ కంపెనీ కార్యాచరణను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, వింజమూరు మండల వ్యవసాయ అధికారి వాసు, వింజమూరు ఉద్యాన అధికారి షహీల్, ఆత్మకూరు ఉద్యాన అధికారి రాజశేఖర్, ఉదయగిరి ఉద్యాన అధికారి జయశ్రీ త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మద్రాస్ బస్టాండ్ ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ ప్రాంగణం పరిసరాలలో రోడ్లను ఆక్రమిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తూ, నిరంతరం ట్రాఫిక్ అంతరాయాలకు కారణంగా నిలుస్తున్న రోడ్డు మార్జిన్ దుకాణాలను తొలగించి, తిరిగి ఏర్పాటు చేయకుండా పర్యవేక్షించాలని కమిషనర్ వైఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంగణాలను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో పేరుకుపోయిన కూరగాయల వ్యర్థాలు, అత్యంత అపరిశుభ్రంగా ఉన్న మార్కెట్ పరిసర ప్రాంతాలు, జనావాసాల మధ్యనే తిరుగుతూ, రోడ్లపై విశృంఖలంగా సంచరిస్తున్న పశువులను గుర్తించిన కమిషనర్ సంబంధిత ప్రాంతపు శానిటేషన్ విభాగం ముగ్గురు సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంహెచ్ఓను ఆదేశించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో



వ్యర్థాలు వేస్తున్న దుకాణదారులను గుర్తించి ఐదు వేల రూపాయలు జరిమానాలను కమిషనర్ విధించారు. పెద్ద సంఖ్యలో వినియోగదారులు విచ్చేసే కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని నిరంతరం అత్యంత పరిశుభ్రంగా ఉంచి పారిశుధ్య ప్రమాణాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని దుకాణదారులు, మార్కెట్ అసోసియేషన్ నిర్వాహకులను కమిషనర్ సూచించారు. అనంతరం భగత్‌సింగ్ కాలనీలో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్ళపట్టాలు అందజేసేందుకు రూపొందిస్తున్న వేదిక ఏర్పాటు నిర్మాణ పనులను జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనూష, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అర్బన్ తహసిల్దార్ షఫీ మాలిక్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు,అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజేతలో వరలక్ష్మీవ్రతం వేడుకలు

**పాదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం ముందస్తు వరలక్ష్మి వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జీ.కామాక్షి మాట్లాడుతూ.. హిందూ స్త్రీలు తమ సౌభాగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన మార్గాన్ని ఉపదేశించమని పార్వతిదేవి, శివుడిని కోరిందని, అప్పుడు ఆ పరమ శివుడు వరలక్ష్మి వ్రతాన్ని గురించి



తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయని విద్యార్థులకు వివరించారు. వరలక్ష్మి వ్రతం శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున జరుపుకుంటారని, అదే విధంగా ముత్తైదువులు అందరూ ఈ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్ ఆవరణం నందు లక్ష్మిదేవి ప్రతిమను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలని వీఆర్ఎల జిల్లా అధ్యక్షుడు లచ్చయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మండలంలోని వీఆర్ఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఎన్ని మారినా వీఆర్ఏల తలరాతలు మారడంలేదన్నారు. అర్హులైన వీఆర్ఎలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించడంతోపాటు నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. కార్యాలయంలో అదనపు డ్యూటీలను రద్దు చేయాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. మండల గౌరవాధ్యక్షుడిగా రాచూరి దుర్గయ్య, అధ్యక్షుడిగా షేక్ పరీద్, ఉపాధ్యక్షుడిగా షేక్ హజరత్, ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్బాషా, కోశాధికారిగా వెంగయ్యలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, బాలు, ప్రధాన కార్యదర్శి ఓబులేసు, వీఆర్వేలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** వీపీఆర్ ఫౌండేషన్ సహాయ సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తున్నామని ఏఎస్ పేట మండల జనసేన పార్టీ కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా తెలిపారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా



గురువారం మండలంలోని అనుమసముద్రం, ఏఎస్ పేట గ్రామాలకు చెందిన ముగ్గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. ఏఎస్‌పేట గ్రామంలో విజయ లక్ష్మి, షేక్ మహబూబ్ బాషా, షేక్ అస్మతునిసా, అనే దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగులతో కొద్దిసేపు మాట్లాడారు. ట్రై సైకిల్ ఉపయోగించే విధానంపై వారికి వివరించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ట్రై సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు చిరంజీవి యువత నియోజకవర్గం అధ్యక్షుడు దాడి భాను కిరణ్, ఆత్మకూరు రూరల్ అధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రవీణ్,టౌన్ నాయకులు గడ్డం వంశీ క్రిష్ణ, ఏఎస్ పేట మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ ఫిరోజ్ బాషా, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మని, యూ.శ్రీనివాసులు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా అలఘునాధస్వామి మహాకుంభమేళోత్సవం

- వీనులవిందుగా స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం
- ప్రముఖుల సందర్శనం
- క్రిక్కిరిసన భక్తజనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అత్యంత పురాతన చరిత్రకలిగి 1247లో నిర్మించబడి 12సంవత్సరాల క్రితం జీర్ణోద్ధరణగావించి అధునాతనంగా ఆకర్షిణీయంగా పునర్నిర్మించబడిన ఆత్మకూరులోని తూర్పువీధిలో శ్రీదేవి, భూదేవిసమేత శ్రీ అలఘునాధస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా పుష్కరమహోత్సవ మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. మంగళవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు బుధవారం కొనసాగగా చివరిరోజు గురువారం స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని వేమంత్రాలమద్య వీనులవిందుగా నిర్వహించారు. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు, తిరుమల ట్రస్ట్‌బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, నిత్యాన్నదాత కంచిపరమేశ్వరరెడ్డి –జయమ్మ దంపతులు కూడా పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం, కళ్యాణమండపం భక్తులతో క్రిక్కిరిసింది. అత్యధికంగా మహిళా భక్తులు పాల్గొన్నారు. గురువారం ఉదయం ప్రాత:కాలపూజ, విష్వక్సేనారాధనం, భగవత్‌పుణ్యాహవాచనం, చతుర్వినంశన, కలశారాధన, ఆవాహితహోమం, భగవత్‌కైంకర్యం, పూర్ణాహుతి, కలశోద్యాపన, ఉదయం 11.15గంటలకు కన్యాలగ్నశుభ అభిజిత్ ముహూర్తంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఅలఘునాధస్వామి వారికి మహాకుంభాభిషేక మహోత్సవం, కలశసంప్రోక్షణ, అష్టబంధనం, స్వర్ణబంధనం, మూలవరులకు అలంకరణ, అర్చన ఆరాధనలు, నైవేద్యం, మహామంగళహారతి, తీర్ధప్రసాదవినియోగం, వేదపండితులచే ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవిసమేత అలఘునాధస్వామి దివ్యకళ్యాణ





మహోత్సవంను అర్చకుల వేదమంత్రాలతో భక్తుల గోవిందనామ నినాదాల మద్య అత్యంత భక్తిప్రత్తులతో వీనువిందుగా నిర్వహించారు. రాత్రి దేవేరుల గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భారీగా అన్నదాన కార్యక్రమం కంచిపరమేశ్వరరెడ్డిచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలు శ్రీచండీ ఉపాసకులు, వాస్తు, జ్యోతిష, వైదిక ఆగమ పండితులు శ్రీ కంభలూరు మధుసూధనశర్మ, శ్రీ ఇనుపకుతిక నాగభూషణం, ఆలయ అర్చకస్వామి శ్రీ విశ్వనాధం శ్రీనివాసశర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం కోలాటప్రదర్శనలు, సామూహిక విష్ణుసహస్రపారాయణం, శ్రీభారతీసంగీత,నృత్య విద్యాలయం విద్యార్థులతో నృత్యప్రదర్శనలు, అన్నమాచార్యసంగీత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామోత్సవంలో డిజెలు, తీన్‌మార్,కోలాటాలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయమిటీ ప్రతినిధులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, సి.సుధాకర్‌రెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి,పెళ్ళూరు వెంకటేశ్వర్లు, పులిమి శైలజారెడ్డి, పట్టణ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది : విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓ

**వింజమూరు, మేనేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు అమృతంలాగా ఉంటుందని విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓ కె.మాశిలామణి పేర్కొన్నారు. గురువారం స్థానిక మా శిలామణి వైద్యశాల నందు తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ సభ్యురాలు హైమావతి సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యశాల వైద్యాధికారి కె.మాశిలమని మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డ యొక్కఆయు ప్రమాణాన్ని పెంచుతుందని తెలిపారు తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లికి క్షేమంగా ఉంటుందన్నారు బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపల ముర్రుపాలు ఇవ్వాలన్నారు. ఆ పాలలో అనేక పోషక పదార్థాలు విటమిన్లు పుష్కలంగా ఉంటాయన్నారు. దాంతో బిడ్డ ఆరోగ్యం అంతగా పెరుగుతారని తెలిపారు. ఆరు నెలల నుండి బిడ్డ తగినంత సమయం దాకా పాలు ఇవ్వాలన్నారు. డయేరియా తదితర వ్యాధులు రాకుండా తల్లిపాలు కాపాడుతాయి అన్నారు. తల్లులకు కూడా బెస్ట్ క్యాన్సర్ వ్యాధులు కూడా రాకుండా ఉంటాయన్నారు. బిడ్డలకు సక్రమంగా పాలు ఇవ్వాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం కూడా ఆరు నెలలపాటు సెలవులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ సమయంలో బిడ్డకు తల్లిపాలు ఇచ్చి వారికి సరైన పోషకాహారం అందించినట్లయితే ఎంతో ఆరోగ్యవంతంగా పెరుగుతారని తెలిపారు. అలాగే క్షయ క్యాన్సర్ కుష్టు హెచ్ఐవి తదితర వ్యాధులు చూపిన తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వకూడదని తెలిపారు అలాంటి బిడ్డలకు పాలను అందించేందుకు తల్లిపాల బ్యాంకును ఏర్పాటు చేశారన్నారు. ఆ బ్యాంకులు కాకినాడ విజయవాడ తిరుపతిలలో ఉన్నాయని తెలిపారు. తల్లులు 450 మిల్లీమీటర్ల నుండి 750 మిల్లీలీటర్ల వరకు తమ



బిడ్డలకు ఉంచుకొని మిగిలిన పాలను తల్లిపాల బ్యాంకుకు అందజేస్తారన్నారు ఈ బ్యాంకు ద్వారా నెల తక్కువ పిల్లలు బరువు తక్కువ ఉన్న పిల్లలకు అందిస్తున్నారని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పిస్తే ఆ ప్రాంతం ఆ మండలం జిల్లా రాష్ట్ర దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వడానికి బదులుగా డబ్బా పాలు పట్టిస్తున్నారని దీనివల్ల బిడ్డ పోషకాహార లోపం కలిగి అనారోగ్యానికి గురవుతున్నారు కావున తల్లులు అపోహలు వీడి తమ బిడ్డలకు తల్లిపాలు వీలైనంత సమయం వరకు ఇవ్వాలన్నారు దీంతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం వంతంగా ఎదుగుతారని సక్రమ ప్రవర్తనతో మెలుగుతారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యశాల చైర్మన్ నిర్మలాదేవి డాక్టర్ ప్రశాంత్ స్నేహ దీన సుజీత్ హిప్సిబా శాంతి ప్రేమలీల మల్లికార్జున విల్సన్ తిరుమలేశు కృష్ణ జయరాజ్ విజయ్ తల్లులు రోగులు తదితరులు ఉన్నారు.

# సోలార్‌విద్యుత్ వినియోగం వినియోగదారులకు లాభదాయకం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సోలార్‌విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే వినియోగదారులకు అత్యంత లాభదాయకం, ప్రయోజనకరమని ఆత్మకూరు విద్యుత్ ఈఈ భానునాయక్ తదితరులు పాల్గొన్నారు. గురువారం ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు వద్ద సోలార్‌విద్యుత్ (సూర్యఘర్) పథకం గురించి వినియోగదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సోలార్ పథకంతో విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ బిల్లుల ఆదా గురించి వారు ఈసదస్సులో ప్రజలకు వివరించారు. కేంద్రప్రభుత్వ సూర్యఘర్ పథకం ద్వారా సోలార్‌ప్లాంట్లును తమ గృహాలకే ఏర్పాటు చేసుకునే విధానం, అందుకు లభించే సబ్సిడి తదితరాలను వివరించారు. స్వయంగా తమ ఇ్ళకే సూర్యఘర్ ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని ఆ విద్యుత్‌ను వినియోగించుకుంటే విద్యుత్ బిల్లులు ఆదా అవుతాయని వారు పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుతో ఎలాంటి సమస్యలు ఉండబోవని, తమకు అవసరమైన విద్యుత్‌ను తామే సమకూర్చుకోవచ్చని వారు తెలిపారు. విద్యుత్‌బిల్లుల తగ్గింపు తమచేతుల్లోనే ఉంటుందని కూడా వివరించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డియి భానునాయక్‌తోపాటు నెల్లూరు జిల్లా విద్యుత్‌శాఖ కార్యాలయ డిఈటి కె.బాలచంద్ర, స్థానిక ఏడిఈ చిన్నస్వామినాయక్, పట్టణ ఏయి జమీలాబేగమ్, సోలార్ ఉత్పత్తిప్లాంటేషన్ నిర్వాహకులు గ్రీన్ ఎనర్జిసోలార్‌సిస్టం కంపెనీ మేనేజింగ్‌డైరెక్టర్ పి.మధు, సిబ్బంది చైతన్య, రసూల్, శంకర్, పలువురు వినియోగదారులు, వివిద ప్రాంతాల విద్యుత్ ఏయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీవర్స్‌కాలనీలో తల్లిపాల అవగాహనా కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీలోని అంగన్‌వాడీకేంద్రంలో గురువారం తల్లిపాల అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత అతిథిగా హాజరయ్యారు. సూపర్‌వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త కె.సుప్రజ ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో సునీలత పాల్గొని పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించి పౌష్టికాహారం గురించి మహిళలకు అవగాహన కల్పించారు. పలువురు గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సదస్సులో సునీలత ప్రసంగించారు. గర్భిణీలు, బాలింతలకు తగినంతగా సమతుల ఆహారం ఆవశ్యకమని, అందుకే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తుందన్నారు. ఈ ఆహారంతోపాటు తమకు అందుబాటులో ఉన్న పౌష్టికాహారాన్ని కూడా తీసుకోవాలని ఆమె సూచించారు. తల్లాపాల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌డైరెక్టర్ హేనాసుజన్ ఆదేశాలమేరకు తాము అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు తమకు పుట్టిన బిడ్డలకు తప్పకుండా తల్లిపాలనే ఇవ్వాలని, ఆమేరకు అలవాటు చేసుకోవాలని, తల్లిపాలు బిడ్డలకు అత్యంత శ్రేష్టమని, తల్లిపాలలో రోగనిరోధకశక్తి అధికంగా ఉంటుందని, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. తల్లిపాల ప్రయోజనాలు, ఆవశ్యకత గురించి అందరూ అవగాహన పెంపొందించుకోవాలని, తమ బిడ్డలకు తప్పకుండా తమ పాలనే ఇవ్వాలని ఆమె కోరారు. తమ పాలనే బిడ్డలకు ఇచ్చే విషయంలో తల్లులు ఎలాంటి అపోహలకు అవకాశం ఇవ్వరాదని ఆమె సూచించారు. తల్లులు ఈవిషయమై తగిన చైతన్యవంతులు కావాలని, తల్లిపాలవారోత్సవాల ప్రచార, అవగాహనా కార్యక్రమాలకు సార్ధకత చేకూర్చాలని సునీలత



పిలుపునిచ్చారు. తల్లిపాల విశిష్టత, బిడ్డలకు కలిగెడి ప్రయోజనాలను గురించి సూపర్‌వైజర్ కస్తూరి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుప్రజ, పలువురు మహిళలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** భగత్ సింగ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా బ్రిడ్జి సెంటర్ వద్ద గణేష్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి గణేష్ మిత్రబృందంతో కలిసి ఈ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్సవాల్లో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మధుబాబు నాయుడు విక్రమరెడ్డి, దేవరకొండ శ్రీను, అధ్యక్షులు సిద్దు, ఉపాధ్యక్షులు ఆల శీను, మధుసూదన్ రెడ్డి, కమిటీ మెంబర్లు అన్సర్, బాబి, శ్రీనివాసులు, సురేంద్ర, రామకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల పనులు పరిశీలించిన ఏపీసీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల పనులను గురువారం సమగ్ర శిక్ష జిల్లా ఆడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేట్ పి. వెంకటసుబ్బయ్య పరిశీలించారు. ఈ సం దరర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలను ఆగస్టు 15న నూతన భవనాల్లోకి మార్చడంతోపాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సైతం అక్కడే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసు న్నామన్నారు. అందులో భాగంగా అదనపు తరగతి గదుల పనులు 13వ తేదీ నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపడ తున్నామన్నారు. విద్యార్థిమిత్ర కిట్లకు సంబంధించి విద్యార్థుల బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. కిట్లు అవసరమైన వారు తెలియచేయాలన్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 తోట శ్రీనివాసులు, సీఆర్‌ఎంటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిక్కవరంలో తల్లిపాల వారోత్సవాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని తిక్కవరంలో సూపర్వైజర్ నారాయణమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భవతి డెలివరీ అయిన వెంటనే గంట లోపు తల్లి దగ్గర బిడ్డకు ముర్రుపాలు కచ్చితంగా త్రాగించాలని, తల్లిపాలు తాగడం వల్ల బిడ్డలు వ్యాధి నిరోధక శక్తి పొందుకుంటాయని తెలియజేశారు. అదేవిధంగా తల్లి పాలు తాగడం వల్ల తల్లి బిడ్డకు అనుభవం పెరుగుతుందని, బిడ్డ భద్రత భావంతో ఉంటారని, తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాదని తెలియజేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ వయసు దగ్గ బరువు ఎత్తు పెరుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు దొడ్డవారపు జయలక్ష్మి కే.సుభాషిని, బి.రాధా, బి.స్వప్న, ఎస్.చంద్రకళ, కే.శాంతమ్మ, తిరుపతమ్మలు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు వద్దు.. సైన్సు అవగాహనే ముద్దు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** సమాజంలోని ప్రజలు నేటికీ మూఢ నమ్మకాలపై విపరీతమైన విశ్వాసం ఉందని, ఆ నమ్మకాన్ని వదిలి సైన్సుపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరం అని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య అన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు హిరోషిమా డే సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్‌పై అవగాహన పెంచుకొని అభివృద్ధి పథంలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఎప్పుడైతే సైన్స్‌పై అవగాహన ఉంటుందో అప్పుడే గ్రామా స్థాయి నుంచి దేశస్థాయి వరకు అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజల కొరకు జన విజ్ఞాన వేదిక ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మారుతి కేశవ కుమార్, వై.ఏడుకొండలు, జి.రమణయ్య, పి.శివరామిరెడ్డి, జెవివి మండల ఉపాధ్యక్షులు కె.వేణుగోపాల్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** భారతదేశ తొలి నోబెల్ బహుమతి గ్రహీత, మానవతావేత్త, జాతీయ గీతం జనగణమ సృష్టికర్త, చిత్రకారుడు వ్యాసకర్త నాటక, నవల రచయిత విశ్వకవి, సాహితీవేత్త రవీంద్రనాథ్ ఠాగూర్ చిరస్మరణీయుడని మర్రిపాడు గ్రంథాలయాధికారి దివానపు నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం ఠాగూర్ 84వ వర్ధంతి సందర్భంగా ఆయన పాఠకులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను సాహితీ రంగంలో ఆయన చేసిన కృషి సేవలను కొనియాడారు. ఠాగూర్ రచించిన గీతాంజలి కావ్యానికి 1913లో నోబెల్ బహుమతి లభించిందని, ఆసియా ఖండంలోనే మొదట నోబెల్ బహుమతి పొందిన వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. రచయిత గానే కాకుండా బాలల కోసం విశ్వ భారతి విశ్వవిద్యాలయం శాంతినికేతన్, విద్యార్థులు విభిన్న కళలు నేర్చుకొనుటకు కళాభవన్ స్థాపించారని గుర్తు చేశారు. వాల్మీకి ప్రతిభ, చిత్రాంగద, ప్రకృతి ప్రతీక, కచ దేవయాని, ముక్త ధార శరదోత్సవ్ మొదలగు నాటకాలే కాకుండా మతాలు వేరైనా పరస్పర స్నేహంతో కలిసిమెలిసి ఉండాలని సాంఘిక ప్రయోజనం కోసం గోరా నవలను రచించారని తెలిపారు. 1896లో కలకత్తా కాంగ్రెస్ సదస్సులో



బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గేయాన్ని ఆలపించి గాయకుడిగా ప్రసిద్ధి చెందారని, ఠాగూర్ రచించిన జనగణమన గీతాన్ని భారత రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 24వ తేదీన జాతీయగీతంగా ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో తపాలా శాఖ సబ్ పోస్ట్ మాస్టర్ ప్రణయ్, పాఠకులు మద్దిపాటి శ్రీనివాసులు, గంగినేని వెంకటేశ్వర్లు, గంగినేని రాములు, కన్నె మరకల రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరులో ఘనంగా బీపీమండల్ జయంతివేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు అనేక పోరాటాలు సాగించి ఫలితాలు సాధించిన బిసిఉద్యమపితామహుడు బి.పి.మండల్ జయంతి వేడుకలను డివిజన్‌స్థాయిలో గురువారం ఆత్మకూరులోని వైయిపిఏ కార్యాలయంలో ఏపా రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బిపిమండల్ చిత్రపటానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిపిమండల్ కృషి,పోరాటాల ఫలితంగానే బిసిలకు 27శాతం రిజర్వేషన్ సౌకర్యం లభించిందన్నారు. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ఆగస్టు7వతేదీన రిజర్వేషన్ సౌకర్యం లభించిందని, ప్రతి ఆగస్టు7ను మండల్‌దినోత్సవంగా స్మారించుకోవాలని ఆయన బిసిలకు పిలుపునిచ్చారు. మండల్ పోరాటాలతో అప్పట్లో జనతాదళ్ నేతృత్వంలోని నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వం భారతప్రధాని వి.పి. శింగ్ జాతీయస్థాయిలో 27శాతం ఉద్యోగాల్లో ఓబిసి రిజర్వేషన్ ప్రకటించారని, 40అదనపు శిఫార్సులు ఇవ్వగా అందులో ఓబిసి రిజర్వేషన్ ఉందని నాగేశ్వరరావు వివరించారు. ఓబిసి రిజర్వేషన్ ప్రకటన కాంగ్రెస్ బిజెపి రాజకీయాలకు నీలిరంగునుండి ఒక బోల్ట్‌లాగా తాకిందన్నారు. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకించడంతో నాడు విద్యార్థులను వీధుల్లోకినెట్టగా ఆత్మాహుతి కూడా చేసుకున్నారన్నారు. రాజీవ్‌గాంధీ పూర్వీకులు నెహ్రూ, ఇందిరాగాందీలు ఓబిసి రిజర్వేషన్లను వ్యతిరేకించారన్నారు. సామాజిక మరియు విద్యాపరమైన వెనుకబాటుతనానికి సంబంధించిన రాజ్యాంగ ప్రమాణాలకు వ్యతిరేకంగా బిజెపి కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించారని, ఓబిసి రిజర్వేషన్లకోసం సోషలిస్ట్, బహుజన ఉద్యమాలు పోరాడాయన్నారు. ఎంసిఆర్ అమలుకు బిఎస్‌పినేత కాన్షీరామ్ నిరసన చేపట్టారని నాగేశ్వరరావు తెలిపారు. ఆధారిత ప్రమాణాలకు కట్టుబడి మండల్ శిఫార్సులను సమర్థించారన్నారు. పిచా&ఢపావేసామేసాత్ పరంగా సైద్ధాంతిక వ్యక్తీకరణతో 1950నుండి ఓబిసి రిజర్వేషన్లకోసం ములాయంశింగ్ యాదవ్, శరద్‌యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్, రామ్‌విలాస్ పాశ్వాన్ తదితరులు మండల్‌కమీషన్ నివేదికను అమలు చేయాలని జనతాదళళ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై వత్తిడితెచ్చారని ఆయన పేర్కొన్నారు. ఓబిసి రిజర్వేషన్లకోసం 1990లో జాతీయస్థాయిలో బిజెపి జనతాదళ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుందని ఆయన వివరించారు. ఓబిసిలకు రిజర్వేషనక కల్పించే ఉత్తర్వులను తొమ్మిదిమంది సభ్యులతోకూడిన రాజ్యాంగధర్మాసనం సమర్థించిందన్నారు. సమస్యాత్మకమైన ఈ సమస్యను సుప్రీమ్‌కోర్టు పరిష్కరించిందని ఆయన పేర్కొంటూ బిపిమండల్ వెనుకబడిన తరగతుల అధికారం కోసం, సామాజిక తరగతులు ఏకంకావాలి, సాధికారత, సమానత్వం,గౌరవం, ప్రాతినిధ్యం కోసం సామాజికపరివర్తనయొక్క మండల్ అజెండాను ముందుకు తీసుకెళ్ళాలన్నారని ఆయన పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆగస్టు7న మండలదినోత్సవంగా స్మరించుకోవాలని నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపా యువజన అధ్యక్షుడు కటారి సుధాకర్‌యాదవ్, ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడు దేవరాల వెంకట్రామయాదవ్‌జిల్లా కార్యదర్శి గాలిబోయిన అయ్యన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం అత్యంత అనర్ధదాయకం : సీఐ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాలకు అలవాటు పడితే విద్యార్థుల జీవితాలపై అత్యంత అనర్ధదాయకమైన ప్రభావం పడుతుందని ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేవాలమేరకు స్థానిక డీఎస్పీ సూచనలతో గురువారం ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజిలో మాదకద్రవ్యాల వినియోగం, దుష్పరిణామాలు గురించి విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు మానవశరీరానికి అత&ంత హాని కల్పించేవని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం ఒక మానసిక వ్యసనమన్నారు. యువతరాన్ని దారిమళ్ళించి చెడువ్యసనాలవైపు దారిమళ్ళించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మాదకద్రవ్యాలంటే ఆనందంకోసం లేదా కాలక్షేపంకోసం మార్చబడిన స్పృహస్థితిని ప్రేరేపించడానికి ఉపయోగించేవని, ఒక సైక్రోయాక్టివ్‌డ్రగ్ మానవశరీరంలోకి ప్రవేశించినపుడు అది మత్తుప్రభావాన్ని ప్రేరేపిస్తుందని గంగాధర్ పేర్కొన్నారు. తద్వారా మానవశరీరంలో ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలు చూపుతుందన్నారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు అలవాటుపడితే భవిష్యత్తుకు తీవ్ర నష్టపరిణామం కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాలు మెదడులోని భాగాలను తిరిగి వైర్‌చేసి సాధారణప్రక్రియలకు అంతరాయం కల్గిస్తాయన్నారు. అవి డోపమైన్‌వంటి కొన్ని రసాయనాలను కూడా మెదడునుండి తొలగిస్తాయన్నారు. టీనేజర్లు



మాదకద్రవ్యవ్యసనం, మానసిక ఆరోగ్యం మరియు ఇతర ప్రతికూల ప్రభావాలవంటి దీర్ఘకాలిక సమస్యలకు గురవుతారని ఆయన పేర్కొంటూ మాదకద్రవ్యాల వినియోగక నిరోధక చట్టం అమలో ఉందని, మాదకద్రవ్యాలకు అలవాటుపడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొంటూ విద్యార్థులు తగిన అవగాహన పెంపొందించుకోవాలని, వాటిజోలికెళ్ళరాదని గంగాధర్ సూచించారు. ఈసందర్భంగా కాలేజి అధ్యాపకులు సిఐ గంగాధర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### చీఫ్ సెక్రటరీ, నేషనల్ హైవేస్

# ఆర్వోతో ఎమ్మెల్యే సోమిరెడ్డి భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలో నేషనల్ హైవేస్ చీఫ్ జనరల్ మేనేజర్ అండ్ రీజినల్ ఆఫీసర్ ఆర్కే సింగ్‌తో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమావేశమయ్యారు. సాగరమాలతో పాటు బద్వేలు రహదారుల నిర్మాణం కోసం సేకరించే భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపు విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై చర్చించారు. ముత్తుకూరు మండలం ఈపూరు వెంకన్నపాళెం, పంటపాళెం, వెంకటాచలం మండలం కురిచెర్లపాడు రైతులకు పరిహారం చెల్లింపు విషయంలో న్యాయం చేయాలని విన్నవించారు. సేకరించబోతున్న భూముల్లో చేతికందే దశలో ఉన్న పంట పూర్తయ్యేవరకు రైతులకు అవకాశం ఇవ్వాలని సూచించారు. పరిహారం చెల్లింపు విషయంలో వ్యత్యాసాలు లేకుండా అందరికీ ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్కే సింగ్‌ను కోరారు. అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ముత్తుకూరు మండలం నేలటూరు పంచాయతీకి సంబంధించి పునరావాస కాలనీల నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చించారు. మాదరాజు గూడూరు వద్ద నేలటూరు ప్రధాన గ్రామం కోసం చేపట్టిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వావిలేటిపాడు వద్ద నేలటూరుపాళెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణ పనులు, నేలటూరు ఎస్సీ కాలనీకి స్థల కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు.

# ఆటవికరాజ్యంలో ఉన్నట్లుగా ఉంది

▸ మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పులి వెందులలో వైసిపి నాయకుడిపై జరిగిన దాడి విషయమై స్పందించిన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆటవికరాజ్యంలో ఉన్నట్లుగా ఉందని వ్యాఖానించారు. రాష్ట్రంలో ఆటవికరాజ్యం నడుస్తుందని ఆయన విమర్శించారు. కడపజిల్లా పులివెందులలో వైసిపి ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, నాయకుడు వేల్పుల రాములపై టిడిపి గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో శాసనమండలి సభ్యుడికే రక్షణ లేకపోతే ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్సీకి పోలీసులు భద్రత కల్పించలేరా అని ఆయన ప్రశ్నించారు. అధికారపార్టీ భయాం దోళనకు గురిచేసి జెడ్పిటిసి స్థానాన్ని గెలుచుకోవాలని చూస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఎన్నికల స్వేచ్ఛను పోగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల కమీషన్ ఈ సంఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పోలీసులు కేసునమోదుచేసి నిందితులను అరెస్ట్‌చేసి నిజానిజాలను తేల్చాలని విక్రమ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీమంతం కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వీవర్స్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం స్తానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వీవర్స్‌కాలనీ అంగన్‌వాడీ కార్యకర్త కె.సుప్రజ ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు సిడిపివో సునీలత శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. తమ పుట్టినింట్లోలాగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడంపట్ల గర్భిణీలు అత్యంత సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సిడిపివో సునీలత, సూపర్‌వైజర్ కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్త సుప్రజలతోపాటు పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

- చేనేత వస్త్రాలు ధరించాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్
- ఒక పండుగలా జరుపుకుంటున్న చేనేత కార్మికులు
- చేనేత జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 11వ జాతీయ చేనేత దినోత్సవం గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్దకు చేనేత కార్మికులు చేనేత ప్రతినిధులు జిల్లా అధికారులు సుమారు 500 మంది చేరుకొని మొదటగా మహాత్మా గాంధీ నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, చేనేతశాఖ అధికారులు చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ప్రతినిధులు అందరూ కలిసి గాంధీ విగ్రహాన్ని పూలమాలతో నివాళులు అర్పించి అటు పిమ్మట జాయింట్ కలెక్టర్ కార్తీక్ చేనేత రాట్నం మీద నూలు వడుకుతూ చేనేత ప్రతినిధులను కార్మికులను ఎంతో ఆనందానికి గురి చేశారు. తరువాత జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. చేనేత దినోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందానికి గురిచేసినదని జిల్లాలో చేనేత ఉత్పత్తుల ప్రోత్సహించాలని, జిల్లా జనాభా మొత్తం చేనేత వస్త్రాలను ధరించాలని పవర్లూమ్ వస్త్రాలు ధరించి అనారోగ్యం పాలు కావద్దని, వారంలో ఒకరోజు ప్రభుత్వ అధికారులకు మొత్తం చేనేత వస్త్రాల ధరించాలని ఆర్డర్ పాస్ చేస్తామని తెలియజేశారు. చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. 1907లో విదేశీ వస్త్రాలు బహిష్కరించి స్వదేశీ వస్త్రాలని కొనుగోలు చేయాలని ఉద్యమం చేసిన రోజు ఆగస్టు 7వ తేదీ. ఆ యొక్క రోజున దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 7,2015 నాడు చేనేత దినోత్సవం ప్రకటన చేసినారు. అప్పటినుండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆగస్టు 7వ తేదీ జాతీయ దినోత్సవం ఒక పండుగలాగా చేనేత ప్రతినిధులు కార్మికులు జరుపుకుంటున్నారు అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ని ప్రకటన చేసి అమలు జరుపుతున్నది. ఈ విధంగా చేనేతలకు మేలు జరిగే కార్యక్రమం చేపట్టిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపినారు. నిన్నటి రోజున రాష్ట్ర మంత్రివర్గంలో నేతన్న నేస్తం పథకాన్ని కూడా అమలు చేయాలని తీర్మానం చేశారు. ఈ యొక్క పథకం వల్ల చేనేతల జీవితాల్లో మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ముడి సరుకులైన రంగు రసాయన మీద జిఎస్టి విధించినది. దీనిని కూడా ప్రభుత్వం రద్దు చేయాలని ప్రభుత్వానికి కోరుచున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో చేనేతలకు నిధులు ఎక్కువ మొత్తంలో కేటాయించాలని, ఆప్కోకు చెల్లించవలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అలా చెల్లించిన ఎడల సొసైటీ కార్మికులకు చేతుల పని దొరుకుతుంది వారికి గిట్టుబాటు కూలి కూడా సమపాళ్లలో దొరుకుతుందని బుధవరపు బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు. గాంధీ విగ్రహం నుండి చేనేత ర్యాలీ బయలుదేరి ట్రంక్ రోడ్డు మీదగా అంబేద్కర్ విగ్రహానికి చిలపలమాలతో నివాళులర్పించి అక్కడ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన్న ప్రాంగణానికి చేరుకొని అక్కడ కొంతమంది చేనేత కార్మికులు చేనేత వృత్తిలో ప్రావీణ్యం గడిచిన వారిని సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అధికారులు ఏడి శ్రీనివాసులు రెడ్డి, వారి సిబ్బంది పద్మశాలి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తాళ్ల నరసింహ స్వామి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మలవతు సుధాకర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, గౌరవ అధ్యక్షులు చింతలపూడి పెంచలయ్య, కోవూరు తెలుగుదేశం నాయకులు గుత్తికొండ వెంకయ్య, వీవర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కేవీ శేషయ్య, వీవర్స్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు సురేష్, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘ రాష్ట్ర నాయకులు ఊకోటి లక్ష్మీనారాయణ, వైకాపా సర్వేపల్లి నియోజకవర్గం చేనేత విభాగం అధ్యక్షులు పముజల శంకరయ్య, దోనేపూడి కోటేశ్వరరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంట్ చేనేత కోఆర్డినేటర్ ఆశం సురేష్, రాష్ట్ర చేనేత కార్మిక సంఘ నాయకులు పమజుల హరి, కైకాల సంఘ అధ్యక్షులు బడతల ప్రభాకర్, పోలిశెట్టి నరసయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొప్పర్తి చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు సోమ అనురాధ, చేనేత మహిళలు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# ఆలయ అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులు

- ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా 10వ తేదీన పలు శంకుస్థాపనలు
- అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలి
- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులు వేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఆగస్టు 10వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల కోరికలను నెరవేర్చే పుణ్యక్షేత్రమైన బిలకూట క్షేత్రం చుట్టూ అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కోట్ల రూపాయల పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.1.6 కోట్లు దేవస్థానం నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి 10వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో నిలిచి పోయిన కోనేరు పనులు పూర్తిచేయడానికి వేమిరెడ్డి దంపతులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతిరెడ్డి ఇద్దరూ రూ.2కోట్లు విరాళంగా ప్రకటించి, కోనేరును పునర్నిర్మించేందుకు ముందుకొచ్చారన్నారు. దీని శంకుస్థాపన కూడా అదే తేదీన జరగనుందని తెలిపారు. ప్రముఖులు, అధికారులు, భక్తులకు వసతుల కోసం రూ.2కోట్ల రూపాయల నిధులతో అతిథిగృహాల నిర్మాణానికి ఎండోమెంట్ మంత్రి రామనారాయణరెడ్డి మద్దతుతో నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే దానికి కూడా శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. రూ.2.65కోట్ల వ్యయంతో దక్షిణ గాలిగోపురం నిర్మాణానికి టెండర్లు పిలవబడినాయని. దేవాదాయ శాఖలో ప్రశాంతిరెడ్డి బోర్డు మెంబర్‌గా ఉండటంతో నిధుల పునర్మంజూరుతో ఈ ప్రాజెక్ట్ మళ్లీ ఊపందుకుందన్నారు. అమెరికాలో నివసిస్తున్న బచ్చు కృష్ణకుమార్ దంపతులు రూ.2 కోట్లు పడమట గాలిగోపుర నిర్మాణానికి విరాళంగా ఇవ్వనున్నారని, శంకుస్థాపన కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో, వారి చేతుల మీదగా నిర్వహించనున్నామని తెలిపారు. కావలికి చెందిన రమేష్‌రెడ్డి స్వంతంగా నిధులు వెచ్చించి, భక్తుల కోసం బాత్‌రూమ్‌లు, కళ్యాణకట్ట నిర్మించేందుకు ముందుకొచ్చారని, ఇది కూడా త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు, రూ.1.5 కోట్లతో 6వేల మంది కూర్చునే సామర్థ్యంతో కళ్యాణ వేదిక నిర్మించనున్నామని, 36వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది ఉండబోతోందని, దాతలను ఈ కార్యక్రమానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ దేవతా కార్యాలలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా భాగస్వామ్యం కావాలని, స్వామివారి అనుగ్రహంతో మన గ్రామం, మండలం, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ శ్రద్ధ, విశ్వాసం, దాతల సహకారం, అధికారుల ప్రోత్సాహం ద్వారా ముందుకు సాగుతుండగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి సేవలో పాల్గొనాలని కోరారు. ఇది కేవలం ఆలయ నిర్మాణం మాత్రమే కాదని, దేవుని ఆశీస్సులతో సమాజాన్ని అభివృద్ధి చేసే యజ్ఞం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, చిలకపాటి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, రావి విజయకుమార్ యాదవ్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి

# అధిక ప్రాధాన్యత

- జిల్లా రెవిన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్‌సాహెబ్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఆర్‌వో హుస్సేన్‌సాహెబ్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల అవిరళ కృషి, త్యాగఫలితమే ఈనాటికి కూడా చేనేత రంగం సజీవంగా ఉందన్నారు. చేనేత అంటే ఒక స్ఫూర్తి, గౌరవం అని, ప్రజలందరూ పాశ్చాత్య వస్తువుల మోజులో పడి మన దేశ సంపదను మర్చిపోతున్నారన్నారు. భారతదేశంలో చేనేత రంగానికి ఒక ప్రత్యేక స్థానం వుందన్నారు. మన చేనేతలు తయారుచేసిన వస్త్రాలు దేశవిదేశాల్లో ఖ్యాతిని గడిరచాయని గుర్తుచేశారు. చేనేత కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, సామాజిక పింఛన్లు, రాయితీలు, విద్యుత్ సబ్సిడీ, తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు మొదలైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ కూడా చేనేత వస్త్రాలు ధరించడం, చేనేత కార్మికులను గౌరవించుకోవడం, చేనేత కళను బతికించుకోవడం ఒక బాధ్యతగా భావించి చేనేతలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తొలుత చేనేత వస్త్రాల ప్రదర్శనను డిఆర్‌వో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి మారుతీ ప్రసాద్, ఎల్‌డిఎం మణిశేఖర్, డిసివో గుర్రప్ప, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, చేనేత కార్మిక సంఘాల నాయకులు బుధవారపు బాలాజీ, కడిమి వెంకటశేషయ్య, సజ్జా వెంకటసురేష్, పముజుల శంకరయ్య, సోమా గోపాల్, కోటేశ్వరరావు, సోమా అనూరాధ, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# నెల్లూరులో 11వ జాతీయ చేనేత దినోత్సవం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని మహాత్మా గాంధీకి పూలమాల వేసి 11వ జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం జరిగింది. అనంతరం నెల్లూరులోని సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గర చేనేత జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి దామా అంకయ్య, చేనేత ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి శేషయ్య, చేనేత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సజ్జ వెంకట సురేష్ ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘ సహాయక కార్యదర్శి పముజుల హరి మాట్లాడుతూ.. ముందుగా నెల్లూరు జిల్లా చేనేత కార్మికులందరికీ 11వ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే 200 యూనిట్లు చేనేతకు ఉచితంగా ప్రకటించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. తరువాత 8 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని వీధించడం జరిగింది. దీని మీద అనేక పోరాటాలు చేనేత కార్మికులు చేయడం వల్ల మన రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీని భరిస్తాం అనడం చాలా సంతోషంగా ఉంది.అదేవిధంగా చేనేత ఉత్పత్తులపై ఉన్నటువంటి 11 రకాల రిజర్వేషన్ చట్టాన్న కఠినంగా అమలుపరిచి చేనేత మగ్గాల మీద తయారయ్యే ఉత్పత్తులను పవర్ లూమ్ మగ్గాలు మీద ఉత్పత్తి కాకుండా చూడాలని ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్‌ని నిర్మించాలి. అలాగే రాష్ట్రంలోని సహకార సంఘాలకు ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న ఎలక్షన్స్ జరపలేదు, ఎలక్షన్స్ జరగకపోవడం వల్ల సహకార సంఘాలన్నీ నిర్వీర్యం అయిపోయి చేనేత కార్మికులు పనిని కోల్పోవడం జరిగింది. తక్షణమే ఎలక్షన్స్ జరిపి చేనేత కార్మికుల యొక్క ఆకలి సావులు ఆత్మహత్యల నుండి కాపాడవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. అలాగే




40శాతం యారన్ సబ్సిడీ 32 పాయింట్ 69 కోట్లు రిబేట్ పథకం 45.96 కోట్లు, త్రిఫ్ట్ ఫండ్ 17.17,మార్కెటింగ్, ఇన్సెంటివ్స్ 21.00, పావలా వడ్డీ 11.05 కోట్లు మొత్తంగా 127.87 కోట్లు సహకార సంఘాలకు బకాయిలు ఉన్నట్లుగా ఆర్టిఐ ద్వారా మేము తెచ్చుకున్న సమాచారం 8 సంవత్సరాలుగా రావాల్సిన త్రిఫ్ట్ ఫండ్ డబ్బులు 17 కోట్లు రావాల్సి వస్తే ఐదు కోట్లు ఇస్తామనడం ఎంతవరకు వాస్తవం అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రశ్నిస్తుంది అని తెలిపారు. అదేవిధంగా మా యొక్క డిమాండ్స్ అన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు తొామిజుల చంద్రశేఖర రావు, చేనేత కార్మిక సంఘం సహాయక కోశాధికారి బైన రాజశేఖర్, జిల్లా స్థాయి చేనేత కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# దాడికిగురైన మహిళను పరామర్శించిన సిపిఎం నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దాడికిగురైె ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న దళిత మహిళ వసంతమ్మను గురువారం సిపిఎం, వ్యవ సాయ కార్మికసంఘం, కెవిపిఎస్ నాయకులు పరామర్శించారు. ఆమెతో మాట్లాడారు. ఆరోగ్యపరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడారు. చేజర్ల మండలం మడపల్లిలో దళితమహిళ లింగంగుంట వసంతమ్మపై అదే గ్రామానికి చెందిన చెలమల సుబ్బారెడ్డి, ఈగా నారాయణరెడ్డిలు బుధవారం రాత్రి విచక్షణారహితంగా దాడిచేశారని, తీవ్రంగా గాయపడిన వసంతమ్మ ఆత్మకూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతుందన్నారు. వ్యవసాయకార్మిక సంఘ జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు మంగళపుల్లయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రఘురామయ్య, ఆలూరు తిరుపాలు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు జె.వెంకమరాజులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా 1234 సర్వేనెంబర్‌లో 2ఎకరాల ఏటిపోరంబోకు భూమిని బాగుచేసుకొని కూరగాయల సాగుచేసుకుటుందన్నారు. 20రోజుల క్రితం చలమల సుబ్బారెడ్డి ఆపొలంపై కన్నేసి అధికారపార్టీనేత అండతో ఆభూమిని ఖాళీ చేయించాలని యత్నించాడన్నారు. అందులోబాగంగా రాత్రికిరాత్రే ఆ పొలంలో పంటను ధ్వంసం చేశాడని తెలిపారు. అడ్డుపడిన వసంతమ్మను కర్రలతో కొట్టి తీవ్రంగా హింసించి కులంపేరుతో దూషించారని వారు పేర్కొంటూ ఈదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్‌చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, కెవిపిఎప్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సహాయం కోసం
# టోల్ ఫ్రీ నెంబర్ 15100

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉచిత న్యాయ సహాయం కోసం అవసరమైన వ్యక్తులు మహిళలు టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంస్థ చైర్మన్ జి.శ్రీనివాస్ సూచనల మేరకు న్యాయమూర్తి వాణి గురు వారం స్థానిక కొండాయపాలెం గేట్ నందుగల జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు నందు లీగల్ ఎయిడ్ క్లినిక్ ఓపెన్ చేశారు. న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ.. న్యాయపరమైన అన్ని సమస్యల పరిష్కారం కోసం లోక్ అదాలత్‌ను సంప్రదించి ఉచిత న్యాయ సహా యాన్ని పొందవలసిందిగా సూచించారు ప్రిలిటిగేషన్ కేసులు నేరుగా అదా లత్‌లో వేయవచ్చని, ప్రస్తుతం కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి ఉచిత న్యాయ వాదులను ఏర్పాటు చేయడం కొత్తగా కోర్టుల లో కేసులు వేయదలచిన మహిళలు పేదవారు అదాలత్ సేవలను విని యోగించుకోవాల్సిందిగా సూచించారు. భారతదేశంలో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు నిరక్షరాశులకు అంగ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ జి.హరికృష్ణ మిలటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రిజిస్టర్‌లో ప్రత్యేక ధర్మములుగా భూములు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విరూపాక్ష స్వామి ఆలయం ప్రత్యేక రిజిస్టర్ నందు కొన్ని భూములు ప్రత్యేక ధర్మములు భూములుగా ఉన్నాయని ఆలయ కర్మ కర్త దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మిట్టపాలెం గ్రామంలోని స్వగృహం నందు విలేకరులతో మాట్లాడారు. సర్వే నెంబర్ 460లో 60సెంట్లు భూమి ఆలయానికి వర్తిస్తుందని ఇతరులకు సంబంధం లేదని ఈ విషయంలో గట్టిగా పోరాటం చేస్తున్న ఘనతతమకు ఉందన్నారు. సర్వే నెంబర్లు 467, 468 లో ఉన్నటువంటి 7 ఎకరాల 27 సెంట్లు భూమికి ఆలయ అధికారులు కౌలు బహిరంగవేలం నిర్వహించి ఉన్నారని ఈ విషయం రికార్డు పరంగా ఉందన్నారు. ముఖ్యంగా సర్వే నెంబర్ 475 లో ఉన్న భూమి ప్రత్యేక ధర్మములుగా ఉందని ధర్మకర్త ఈ సందర్భంగా తెలిపారు. ప్రత్యేక రిజిస్టర్ లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం భూములునుండి వస్తున్న వరు మానంను శుక్రవారం రాత్రిపూట సహస్ర నామార్చన, ప్రత్యేక మహా నైవేద్యంకు ఉపయోగిస్తున్నట్లు ధర్మకర్త తెలియజేశారు. మహాశివరాత్రి పర్వదినాన రుద్రాభిషేకము కార్యక్రమాలు చేస్తున్నామని కర్మ కర్త వెల్లడిం చారు. కార్తీక మాసంలో పూర్ణిమ కాయ మహా రుద్రాభిషేకం, విశేష నివేశన సహస్రనామార్చన ప్రత్యేకంగా జరుపుతామని తెలిపారు. భూములు సొంతదారులే స్వాధీనంలో ఉంచుకొని కార్యక్రమాలు జరిగేలా చూస్తు న్నారన్నారు. వారు నిర్వహించని యెడల దేవస్థానం వారు జరపవలసిన అవసరం లేదని ప్రత్యేక రిజిస్టర్ చెప్తుందని ధర్మకర్త అన్నారు. ప్రత్యేక రిజిస్టర్ లో పొందుపరిచిన కార్యక్రమాలు వైభవంగా చేస్తూ మరింతగా కార్యక్రమాలను ఘనంగా సాంప్రదాయపదంగా చేస్తున్నామని తెలిపారు. దువ్వూరు కుటుంబం విషయంలో కొంతమంది అర్థం లేని ఆరోపణలు చేస్తూ ఉన్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర హైకోర్టులో భూమిపై కేసు నడుస్తుందన్నారు. అదేవిధంగా స్టే ఆర్డర్ ఉన్నట్లు తెలిపారు.

## జిందాల్ కంపెనీ ప్రతినిధులతో కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా జిందాల్ కంపెనీ ప్రతినిధులు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌తో కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ చాంబర్‌లో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని దొంతాలి ప్రాంతం వద్ద 12 మెగావాట్ల తో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం కోసం 6కోట్ల రూపాయలకు పెర్ఫార్మెన్స్ బ్యాంకు గ్యారెంటీని కమీషనర్ కు కంపెనీ ప్రతినిధులు అందజేశారు. జిందాల్ కంపెనీ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 20 మెగావాట్లు, విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 15 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను స్థాపించి, చెత్త నుండి కరెంటును విజయవంతంగా ఉత్పత్తి చేస్తున్నట్లు కంపెనీ ఆపరేషన్ ప్రెసిడెంట్ ఎంవీ చారి, బృందం కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఓఎస్‌డి టెక్నికల్ ఎంఏయుడి ఖాజావలి, ఈఈ రహంతు జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం



**కావలి,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానమైన సిలువుల సెంటర్లకు ఉచితంగా 150 నుండి 200 యూనిట్లను విద్యుత్తును ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరు బాల గురుస్వామి తెలిపారు. నాయి బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్తును 150 నుండి 200 యూనిట్లకు పెంచుతూ క్యాబినెట్ భేటీ ఆమోదంపై సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారని, గురువారం ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నేతృత్వంలో నిర్వహించాయి. బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్తును మంత్రి మండలి సభ్యుల ఆమోదం తెలిపారని, ప్రస్తుత రాష్ట్రవ్యాప్తంగా కేటగిరి టు సర్వీసుల కింద 40,808 సెలూన్ షాపులు గుర్తింపు పొంది ఉన్నాయని ఈ షాపులు అన్నిటికి నెలకు 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తును అందించుతున్నట్లు వెల్లడించారు. మంత్రి కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మలకు ఇచ్చే గౌరవ వేతనం 20 వేల నుంచి 25 వేలకు పెంచుతూ చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు ఎనిమిదో తేదీ శుక్రవారం నాడు నాయి నాయి బ్రాహ్మణ సోదరులు అందరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేయాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ నాయకుడు ఉప్పుటూరు బాల గురుస్వామి పిలుపునిచ్చారు.

## వివిధ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. కావలి పట్టణములోని మాగుంట పర్వతం రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన రాయలసీమ రుచులు హొటల్ను ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి ప్రారంభించారు. హొటల్ యాజమాన్యం ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. భోజనప్రియలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించి భోజన ప్రియుల ఆదర అభిమానాన్ని పొందాలని హొటల్ యాజమాన్యానికి తెలిపారు. పట్టణంలో కో-పరేటివ్ కాలనీ చెందిన గొట్టిపాటి నరసింహ ప్రసాద్ నాయుడు సోదరుడు ఉమామహేశ్వరరావు నాయుడు సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కావల పట్టణానికి చెందిన పేపాల రోశయ్య కుమార్తె నిహారిక నిశ్చితార్థ కార్యక్రమంలో హొటల్ ఎస్ఆర్ పార్కులు జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు.